ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
బుధవారం 29, జులై 2026 www.prajajyothinews.com పేజీలు :10

## గంజాయి విక్రయాల ముఠా గుట్టురట్టు: నలుగురు యువకులు అరెస్ట్




జగిత్యాల టౌన్, జూలై 28 (ప్రజా జ్యోతి):జగిత్యాల పట్టణంలో గుట్టు చప్పుడు కాకుండా సాగ ుతున్న గంజాయి విక్రయాల నెట్‌వర్క్‌ను జగిత్యాల టౌన్ పోలీసులు విజయ వంతంగా భగ్నం చేశారు. పోలీ సుల ప్రత్యేక తనిఖీల్లో భాగం గా నలుగురు యువకులు పట్టుబ డ్డారు. వారి వద్ద నుండి 120 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు మీడియా కు వెల్లడించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో పలు ఆసక్తికర విషయాలు వెలుగుచూశాయి. నిందితులు ఇతర రాష్ట్రాల నుండి రహస్యంగా గంజాయిని జగిత్యాల కు రవాణా చేస్తున్నట్లు తేలింది. ఇక్కడి స్థానిక యువతను,



## అప్పటి పాలక కుటుంబం లో వున్నందుకు

# సిగ్గుతో తలదించుకుంటున్న

- నెరేళ్ల దాష్టీక ఘటనపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు
- అప్పటి పాలక కుటుంబం లో వున్నందుకు సిగ్గుతో తలదించుకుంటున్న
- బాధితులకు కోటిరుపాయల పరిహారం ఇవ్వాలి
- అప్పటి పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలి

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూలై 28 (ప్రజాజ్యోతి) గత భారాస ప్రభుత్వ హయాంలో జరిగిన దమనకాండపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత సంచలన వాక్యాలు చేశారు  మంగళవారం నేరెళ్ల లో బాధిత కుటుంబాన్ని కలసి అప్పటి పాలక కుటుంబంలో సభ్యురాలిగా ఉన్నందుకు సిగ్గుతో తలదించుకుంటూ నెరేళ్ల బాధితులకు బహిరంగ క్షమాపణలు తెలిపారు. బాధితుడు గంధం గోపాల్ కుటుంబాన్ని పరామర్శించిన కవిత నెరేళ్ల బాధితులకు రూ. కోటి పరిహారం ఇవ్వాలని, అప్పటి పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై రేవంత్ రెడ్డి, కేటీఆర్,



## పెద్దపల్లి జిల్లాలో విస్తారంగా వర్షాలు

**– కమాన్‌పూర్‌లో అత్యధికంగా 59.8 మి.మీ. నమోదు**

పెద్దపల్లి ప్రతినిధి, జూలై 28 ప్రజాజ్యోతి: పెద్దపల్లి జిల్లాలో మంగళవారం పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. జిల్లా వ్యాప్తంగా నమోదైన మాన్యువల్ (వాస్తవ) వర్షపాత గణాంకాల ప్రకారం కమాన్‌పూర్ మండలంలో అత్యధికంగా 59.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత పెద్దపల్లి మండలంలో 52.4 మి.మీ., పాలకుర్తి మండలంలో 52.2 మి.మీ., మంథని మండలంలో 43.6 మి.మీ., శ్రీరాంపూర్ మండలంలో 38.0 మి.మీ., జూలపల్లి మండలంలో 34.6 మి.మీ., రామగుండం మండలంలో 29.2 మి.మీ., ఎలిగేడు మండలంలో 28.8 మి.మీ., సుల్తానాబాద్ మండలంలో 26.2 మి.మీ., అంతర్గాం మండలంలో 22.6 మి.మీ.,

## ప్రజలకు సత్వర న్యాయం, విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

**-వార్షిక తనిఖీల్లో భాగంగా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.**

వేములవాడ,జులై,28:ప్రజాజ్యోతి. మంగళవారం రోజున వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీక రించి,వారు ప్రదర్శించిన ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్‌ను,వారికి కేటాయించిన కిట్ ఆర్టికల్స్ ని పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లోని వివిద విభాగా లు,రికార్డులు,రిజిస్టర్లు,క్రైమ్రికార్డులు,జనరల్



## ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి



# రైతులకు వానకాలం సాగు ఎల్నినో ప్రభావం పై వ్యవసాయశాఖ అవగాహన కార్యక్రమం

**ఇల్లంతకుంట జూలై 28(ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా3ఇల్లంతకుంట మండలం ముస్కానిపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం వానకాలం సాగు, ఎల్ నినో ప్రభావం పై రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు ప్రస్తుతం ఎల్నినో ప్రభావం వలన భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టడంతో బోర్లలో, బావులలో నీటి మట్టాలు తగ్గుతున్నాయని తెలియజేయడం జరిగింది. చెరువులు పూర్తిస్థాయిలలో నిండే పరిస్థితి కనిపించడం లేదు. చివరి దశలోవర్షాలు వచ్చిన కూడా చెరువులు పూర్తిగా నిండే అవకాశం తక్కువగా ఉంది. రైతులు మొత్తం విస్తీర్ణంలో వరి సాగు చేయకుండా, కొంత భాగంలో ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని తెలియజేయడం జరిగింది. తక్కువ నీటితో సాగు చేయగల పంటలు జొన్న పెసర, మినుము, కంది, పొద్దు తిరుగుడు, ఆముదం, పంటలు సాగు చేయాలి. రాబోయే రోజుల్లో బోర్లు, చెరువుల ద్వారా నీటి లభ్యత మరింత తగ్గే అవకాశం ఉంటుంది. నీటిని ఆదా చేస్తూ ప్రత్యామ్నాయ



పంటలను సాగు చేసి నష్టాలను తగ్గించుకోవాలని తెలియజేయండం జరిగింది. రైతులు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వరి సాగును కొంత మేర తగ్గించి, ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గ చూపాలని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్, మండల్ స్పెషల్ ఆఫీసర్ ు. రామకృష్ణ ఏం పి డి ఓ శశికళ, వ్యవసాయ విస్తీర్ణ అధికారి అభిషేక్ గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ రైతులు పాల్గొన్నారు.

# మంథని సీహెచ్‌సీలో 24 గంటల ప్రసూతి, చిన్నపిల్లల వైద్య సేవలు

**– జిల్లా ఆసుపత్రుల సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్**



**మంథని జూలై 28 (ప్రజాజ్యోతి):** మంథని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ సీ) లో ముగ్గురు స్పెషలిస్ట్ డాక్టర్లు నియమితులైనట్లు పెద్దపెల్లి జిల్లా ఆసు పత్రుల సూపరి ంటెంట్ డాక్టర్కే. శ్రీధర్ తెలిపారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లో ఇటీవల నిర్వహించిన వైద్యుల నియామకాల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా మంథని సీహెచ్‌సీలో వైద్యులను నియమించినట్లు తెలిపారు. గైనకాలజిస్ట్‌గా డాక్టర్ మామిడిపల్లి ప్రవంతి, అనస్తీషియా స్పెషలిస్ట్‌గా డాక్టర్ గుంట మౌనిక, పీడియాట్రిషన్‌గా డాక్టర్ నరేష్ లు నియమి తులయ్యారన్నారు. ముగ్గురు ప్రత్యేక వైద్య నిపుణులతో ఇకపై సీహెచ్‌సీ మంథనిలో 24 గంటల పాటు ఎటువంటి ఆటంకం లేకుండా ప్రసూతి సేవలు, చిన్నపిల్లల వైద్య సేవలు నిరంతరాయంగా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. మంథని, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ మెరుగైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన, ఉచిత వైద్య సేవలను పొందాలని డాక్టర్ శ్రీధర్ కోరారు.

# సర్ పై ప్రత్యేక దృష్టి సారించిన కవ్వంపల్లి

**– ఇంచార్జీతో కలిసి గ్రామాల్లో సమీక్షలు**



**తిమ్మాపూర్, జూలై 28( ప్రజాజ్యోతి ) :-** మానకొండూర్ నియోజకవర్గంలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ పై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గ్రామాల్లో పర్యటిస్తూ వాటి అమలు తీరుపై సమీక్షలు జరుపుతున్నారు. అందులో భాగంగానే మంగళవారం మానకొండూర్ మండలంలోని అన్నారం,దేవంపల్లి, మానకొండూరు గ్రామాల్లో పార్టీ నియోజకవర్గ సర్ ఇంచార్జీ కొండల్ రెడ్డితో కలిసి పర్యటించారు. ఆయా గ్రామాల్లో బూత్ లెవల్ ఏజెంట్లు, బీఎల్వోలతో సమీక్షలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ,ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించాలని సూచించారు. బీఎల్వోలు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వహిం చాలని కోరారు. సవరణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు తలెత్తకు ండా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సత్యనారాయణ, పార్టీ నాయ కులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి, పెంచాల కిషన్ రావు, నాగిశెట్టి రాజయ్య, రొంటాల లక్ష్మారెడ్డి, అంజిరెడ్డి,బుర్ర శ్రీధర్, బొట్ల కిషన్, ఇర్ఫాన్, తాళ్లపల్లి నరేష్, కోండ్ర సురేష్, శంకర్, కనకం అశ ోక్,బండెల మహేందర్,వేగోళం శ్రీనివాస్ గౌడ్ తోపాటు బీఎల్ఏలు, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు

# వీణవంక పోలీస్ స్టేషన్‌లో హుజురాబాద్ ఏసీపీ మాధవి ఆకస్మిక తనిఖీ

**– రికార్డులు, పెండింగ్ కేసులు, శాంతిభద్రతలపై సమీక్ష**



**వీణవంక, జులై 28 ( ప్రజాజ్యోతి )** హుజురాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) మాధవి వీణవంక పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పనితీరు, కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలపై సమగ్రంగా పరిశీలించారు. స్టేషన్‌కు చేరుకున్న ఏసీపీకి అధికారులు స్వాగతం పలికారు. అనంతరం స్టేషన్‌లోని ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల పురోగతి, నేరాల నమోదు విధానం, దర్యాప్తు తీరు, బెయిల్‌పై ఉన్న నిందితుల పర్యవేక్షణ, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిఘా, సీసీటీఎన్ఎస్ రికార్డులు, స్టేషన్ డైరీ, విజిటర్ రిజిస్టర్, మాల్ఖానా, ఆయుధాగారం తదితర అంశాలను పరిశీలించారు. రికార్డులు ఎప్పటికప్పుడు నవీకరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఏసీపీ మాధవి మాట్లాడుతూ, ప్రజలకు సత్వర న్యాయం అందేలా ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా స్వీకరించి చట్టపరంగా వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, మహిళలు, చిన్నారులు, వృద్ధులకు సంబంధించిన కేసులను అత్యంత సున్నితంగా, ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు బీట్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని, రాత్రి గస్తీలను కట్టుదిట్టం చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ ఇసుక రవాణా, గుట్కా, నిషేధిత పొగాకు ఉత్పత్తుల రవాణా, సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును నిరంతరం పరిశీలించాలని, ప్రజల్లో చట్టాలపై అవగాహన కల్పిస్తూ కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా వ్యాపించే అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులపై అప్రమత ్తంగా ఉండి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన ఏసీపీ మాధవి, పోలీస్ సిబ్బంది ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. రూరల్ సీఐ పులి వెంకట్ ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**గంభీరావుపేట జూలై 28 (ప్రజా జ్యోతి);** గంభీరావుపేట మండల కేంద్రంలోని బరగలగూడెం కు చెందిన పిట్ల రాములు, వయస్సు 41 సంవత్సరాలు, ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున ్నాడు. సుమారు నాలుగు నెలల క్రితం మహేంద్ర ఫైనాన్స్, కరీంనగర్ ద్వారా ట్రాక్టర్ మరియు గడ్డి కట్టల మిషన్‌ను లోన్‌పై తీసుకున్నాడు. ట్రాక్టర్ ఆశించిన స్థాయిలో పని లభించకపోవడంతో ఇప్పటివరకు ఒక్క కిస్తీ కూడా చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులకు గురై. ట్రాక్టర్ ఇఎంఐ లు, చెల్లించలేకపోతే ట్రాక్టర్‌ను ఫైనాన్స్ వారు తీసుకెళ్లిపోతారని ఆందో ళన చెందుతూ, మంగళవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఫ్యాన్ కు ఉరివేసుకొని మృతి చెందాడు. మృతుని భార్య పిట్ల హైమావతి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆర్థిక ఇబ్బందులు మరియు లోన్ కిస్తీలు చెల్లించలేక మనస్తాపానికి గురై తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని, అతని మరణంపై ఎవరి పైనా ఎలాంటి అనుమానం లేదని మృతుడి భార్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ సిహెచ్. శ్రీకాంత్ కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



# ధాన్యం కొనుగోళ్లలో భారీ గోల్‌మాల్..

– దర్యాప్తు చేయాలని బిజెపి నాయకుల డిమాండ్



**సుల్తానాబాద్: జూలై 28 (ప్రజా జ్యోతి)** హెచ్‌అండ్‌టి గోదాముల ద్వారా ఖరీఫ్, రబీ సీజన్ల ధాన్యం కొనుగోళ్లలో సుమారు రూ. 700 కోట్ల కుంభకోణం జరిగిందని బీజేపీ రాష్ట్ర నాయకుడు గొట్టిముక్కుల సురేష్‌రెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంపై అమలు సంచాలక సంస్థ (ఈడీ), కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ), విజిలెన్స్‌తో సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మంగళవారం సుల్తానాబాద్‌లోని ఎస్‌ఆర్ గార్డెన్స్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి 290 క్వింటాళ్ల ధాన్యం లోడ్‌కు రూ. 18 వేల చొప్పున అక్రమ వసూళ్లు జరుగుతున్నాయని, స్థానిక ఎమ్మెల్యే అండదండలతో కొందరు రైస్‌మిల్లర్లు, గోదాం నిర్వాహకులు, అధికారులు కుమ్మక్కై రైతులను నష్టపరుస్తున్నారని ఆరోపించారు. భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) అన్ని ఖర్చులు భరిస్తున్నప్పటికీ రైతులపై అదనపు భారం మోపడం సరికాదన్నారు. ఒక్కో లారీపై రైతుకు రూ. 18 వేల వరకు నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు. సీఎంఆర్ బియ్యాన్ని స్వీకరించని గోదాం నిర్వాహకులు, సీఎంఆర్‌ను అప్పగించని రైస్‌మిల్లులపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రం నుంచి గోదాం వరకు ప్రతి దశలో అవినీతి, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తూ, ఎఫ్‌సీఐ నిధుల దుర్వినియోగంపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కుంభకోణానికి సంబంధించిన ఆధారాలను ఈడీ, సీబీఐ, కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తామని, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు బీజేపీ తరఫున పోరాటం కొనసాగిస్తామని సురేష్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్, కాసాగోని నిర్మల, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రఫీక్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అరుణ్ రంజా, కొల్లూరి సంతోష్, బండారి లత, మెండే శంకరయ్య, కొమ్మిడి రాజేందర్‌రెడ్డి, మల్కా భాగ్యలక్ష్మి, ఉషణ అన్వేష్, పెరక రమేష్, ఏనుగు రాజిరెడ్డి, మారం రమేష్, దాసరి వెంకటేష్, నల్లవెల్లి శంకర్, వడ్లకొండ శశివర్ధన్, శాలిగంటి కొమురయ్య, దాసరి చందు, వీరగోని కిరణ్, కొత్తూరు సంపత్, సుబ్బని సురేష్, రమేష్ గౌడ్, శేఖర్ మాస్టర్, ఈర్ల ప్రశాంత్, ఈనెంకా వెంకటేష్, కరెంగుల హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఉపకులపతి



**కరీంనగర్ కలెక్టరేట్, జులై 28 (ప్రజాజ్యోతి )** శాతవాహన విశ్వవిద్యాలయ పరిధిలో జరుగుతున్న ఎల్. ఎల్. బి. నాల్గవ సెమిస్టర్ పరీక్షలను విశ్వవిద్యాలయ సైన్స్ కళాశాలలో ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను, సీటింగ్ అమరికలను, పరీక్షల నిర్వహణ తీరును వారు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ, విశ్వవిద్యాలయ నిబంధనలకు లోబడి పరీక్షలను అత్యంత పారదర్శకంగా, కట్టుదిట్టమైన భద్రతా ప్రమాణాల మధ్య ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. పరీక్ష హాల్‌లో మాల్ ప్రాక్టీస్‌కు తావులేకుండా నిఘా ఉంచాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, చీఫ్ సూపరింటెండెంట్, డా. రమాకాంత్, డా. సరసిజ పాల్గొన్నారు.

## పారమిత పాఠశాల విద్యార్థుల పర్యావరణ ర్యాలీ




**కరీంనగర్ టౌన్,జూలై 28 (ప్రజాజ్యోతి):** ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జ్యోతినగర్‌లోని ఎక్స్‌ప్లోరికా పాఠశాల 5, 6, 7, 8 తరగతుల విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు "ప్రకృతిని కాపాడుదాం -- భావితరాలను రక్షిద్దాం", "ఒక్క మొక్క -- వెయ్యి ప్రాణాలకు ఆధారం" వంటి నినాదాలతో ర్యాలీ నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించారు. ర్యాలీలో భాగంగా జ్యోతినగర్ నివాసితులకు విద్యార్థులు మొక్కలను పంపిణీ చేసి, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని విజ్ఞప్తి చేశారు. వృక్షాల పెంపకం, ప్రకృతి వనరుల సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఈ. ప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అన్నారు. చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై బాధ్యతాయుతమైన ఆలోచనలు పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు చేపట్టిన అవగాహన ర్యాలీ, మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా భావితరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించాలని పాఠశాల యాజమాన్యం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు అనూకర్, వి. యు. ఎం. ప్రసాద్, ప్రసూన, ప్రాచి, రాకేష్, రష్మిత, ప్రిన్సిపాల్ శర్మిష్ట, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నెరేళ్ల దాష్టీక ఘటనపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు

- అప్పటి పాలక కుటుంబంలో వున్నందుకు సిగ్గుతో తలదించుకుంటున్న
- బాధితులకు కోటిరుపాయల పరిహారం ఇవ్వాలి
- అప్పటి పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలి



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూలై 28 (ప్రజాజ్యోతి)** గత భారాస ప్రభుత్వ హయాంలో జరిగిన దమనకాండపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత సంచలన వాక్యాలు చేశారు మంగళవారం నెరెళ్ల లో బాధిత కుటుంబాన్ని కలసి అప్పటి పాలక కుటుంబంలో సభ్యురాలిగా ఉన్నందుకు సిగ్గుతో తలదించుకుంటూ నెరేళ్ల బాధితులకు బహిరంగ క్షమాపణలు తెలిపారు. బాధితుడు గంధం గోపాల్ కుటుంబాన్ని పరామర్శించిన కవిత నెరేళ్ల బాధితులకు రూ. కోటి పరిహారం ఇవ్వాలని, అప్పటి పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై రేవంత్ రెడ్డి, కేటీఆర్, బండి సంజయ్‌లు ఎందుకు మౌనంగా ఉన్నారంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాజన్నా సిరిసిల్ల జిల్లా నెరేళ్ల ఘటన మళ్లీ రాజకీయంగా వేడెక్కింది. తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత నెరేళ్ల బాధితుడు దివంగత గంధం గోపాల్ కుటుంబాన్ని పరామర్శించారు. అప్పట్లో ఇసుక మాఫియా, పోలీసుల దాష్టీకానికి గురైన బాధితుల కష్టాలను గుర్తుచేసుకుంటూ కవిత తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన ఈ ఘోరానికి అప్పటి పాలక కుటుంబ సభ్యురాలిగా తాను సిగ్గుపడుతున్నానని, బాధితులకు మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నానని ప్రకటించారు. బాధితుల రక్తంపై అందరూ రాజకీయం చేశారే తప్ప.. ఏ ఒక్కరూ న్యాయం చేయలేదని కవిత మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్, కేంద్ర మంత్రి బండి సంజయ్‌లపై ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్నికల ముందు బాధితుల పేరిట ఓట్లు అడిగిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చి 30 నెలలు గడుస్తున్నా బాధితులను పట్టించుకోలేదని ఆరోపించారు. జాతీయ ఎస్సీ కమిషన్ రిపోర్ట్ ఏమైందో బండి సంజయ్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇసుక దందా వెనుక ఉన్న బడా బాబులను కాపాడేందుకు ఒక ఎస్సైని బలిపశువును చేశారని, అసలు సూత్రధారులైన పోలీసులపై చర్యలు తీసుకోలేదని విమర్శించారు. తొమ్మిదేళ్లుగా నరకం అనుభవించిన గంధం గోపాల్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూపాయి సాయం అందకపోవడం దారుణమన్నారు. నెరేళ్ల బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని కవిత స్పష్టం చేశారు. అవసరమైతే బాధితులను తీసుకొని ఢిల్లీ వేదికగా ఎస్సీ కమిషన్ ముందు పోరాడతామని హెచ్చరించారు. ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు మానవత్వంతో స్పందించి బాధితులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి మజీద్, మాజీ మంత్రి బోడ జనార్దన్, రాష్ట్ర నాయకులు రూప్ సింగ్, పవన్, రంజిత్, ఆనంద్, ప్రవీణ్, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ నాగరాజు, మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ చైతన్య, మాజీ వైస్ ఎంపీపీ భాస్కర్, జావిద్, మార్వాడి దేవరాజు, బైరి రాజేష్, అశోక్, భూపతి, రాజిరెడ్డి, రమావత్ మోహన్, రేణుక, మంగ, లాస్య, శైలజ, సంధ్య, వీర్నపల్లి ఇంచార్జ్ బండి శ్రీహరి, వేములవాడ ఇంచార్జ్ తోట కనకయ్య, లక్ష్మణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా టి. తిరుపతి

### – ప్రధాన కార్యదర్శిగా ఓరెం చిరంజీవి



ధర్మారం, జులై 28 (ప్రజా జ్యోతి): రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ధర్మారం పట్టణ కాంగ్రెస్ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా తుమ్మల తిరుపతి యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఓరేం చిరంజీవి లను ఎన్నుకొని ఈ మేరకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరవేసి పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠను మరింత పెంచేలా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడియా రూప్లా నాయక్, పార్టీ బ్లాక్-2 అధ్యక్షులు కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కొత్త నర్సింహులు, యూత్ కాంగ్రెస్ ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షులు అశోద అజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సోగాల తిరుపతి, ధర్మారం ఉప సర్పంచ్ ఎలిగేటి మల్లేశం, మాజీ వైస్ ఎంపీపీ మేడవేణి తిరుపతి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లు పాలకుర్తి రాజేశం గౌడ్, మార్కెట్ డైరెక్టర్ కాంపెల్లి రాజేశం, కాడే సూర్యనారాయణ, మాజీ ఎంపీటీసీ తోడేటి రాజలింగయ్య, మాజీ ఉప సర్పంచ్ ఒడ్నాల శంకరయ్య, మాజీ వీఎస్ఎస్ చైర్మన్ దేవి జనార్ధన్, పార్టీ సీనియర్ నాయకులు దాగెటి ఉదయ్, జంగ మహేందర్, కంసాని ఎల్లయ్య, పెరుమాండ్ల ప్రసాద్, యువ నాయకులు దేవి అఖిల్, పాలకుర్తి సాయి, మేడవేణి హరీష్, ఎం.డి. రఫీక్, మహిళా నాయకురాలు దేవి లావణ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బహుమతి పొందిన రిషిక



గంభీరావుపేట జూలై 28 (ప్రజా జ్యోతి); గంభీరావు పేట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగన్నపేటలో 10వ తరగతి చదువుతున్న పర్షకుర్మ రిషిక ఉషాబాల పత్రిక వారు నిర్వహించిన జాతీయ స్థాయి పిల్లల కోసం పిల్లలు రాసిన కథల పోటీకి పట్టుదల అనే శీర్షికతో కథను రాసింది. పిల్లలు పట్టుదలతో ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగిన ఓ విద్యార్థి జీవితాన్ని అద్భుతంగా కథ రూపంలో రాసి బహుమతి పొందినది. బహుమతి పొందిన రిషికను తెలుగు ఉపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి సంటి గంగారాం మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థినిని అభినందిచారు.

# పాదం, మడమ నొప్పులను నిర్లక్ష్యం చేయొద్దు

### – యశోద హాస్పిటల్ డాక్టర్ డి.బి. ఆదిత్య సోమయాజి



కరీంనగర్ టౌన్ జూలై 28( ప్రజా జ్యోతి )పాదం, మడమ నొప్పులను సామాన్యమైనవిగా భావించి నిర్లక్ష్యం చేయవద్దని యశోద హాస్పిటల్ వైద్యులు డాక్టర్ డి.బి. ఆదిత్య సోమయాజి సూచించారు. మంగళవారం కరీంనగర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ పాదం, మడమ చికిత్సల్లో వచ్చిన ఆధునిక మార్పులు, సాంకేతిక పురోగతిపై ఆయన వివరాలను వెల్లడించారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాదం, మడమ సమస్యలు చాలా సాధారణమైనప్పటికీ, అత్యధికులు నొప్పి తీవ్రమయ్యే వరకు ఉపేక్షిస్తుంటారని తెలిపారు. మడమ నొప్పి, తరచుగా బెణకడం, పాదం ఆకృతి మారడం, క్రీడా గాయాలు, మధుమేహం వల్ల వచ్చే సమస్యలను కేవలం వయోభారం వల్ల వచ్చినవిగా భావించవద్దని పేర్కొన్నారు. ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదిస్తే పెద్ద సమస్యలతో పాటు శాశ్వత వైకల్యాన్ని కూడా నివారించవచ్చని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆధునిక స్కానింగ్ పద్ధతులు అందుబాటులోకి రావడంతో సమస్యలను కచ్చితంగా గుర్తించి, ప్రతి రోగికి తగిన చికిత్స అందించే అవకాశం ఏర్పడిందన్నారు. చిన్న కోతలతో (మినిమల్లి ఇన్వేసివ్) చేసే శస్త్రచికిత్సల వల్ల నొప్పి తక్కువగా ఉండి, బాధితులు త్వరగా కోలుకుంటారని తెలిపారు. అత్యాధునిక ఇంప్లాంట్లు, 3డీ ప్రింటింగ్ సాంకేతికత సహాయంతో సంక్లిష్ట ఎముక విరుగుళ్లు, పాద వికృతులు, ఎముక లోపాలను సమర్థవంతంగా సరిదిద్దవచ్చని వెల్లడించారు. బాధితుల అవసరాన్ని బట్టి కీళ్లను కాపాడే శస్త్రచికిత్సలు, యాంకిల్ జాయింట్ మార్పిడి ద్వారా నడకను సాధారణ స్థితికి తీసుకురావచ్చని వివరించారు. ఆధునిక ఫిజియోథెరపీ, పునరావాస చికిత్సల ద్వారా రోగులు త్వరగా తమ రోజువారీ పనులు, ఉద్యోగాలు, క్రీడల్లో తిరిగి పాల్గొనవచ్చని తెలిపారు. మధుమేహ బాధితులు క్రమం తప్పకుండా పాదాలను పరిశీలించుకోవాలని, సరైన చెప్పులు ధరించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన పాదాలే చురుకైన జీవితానికి బలమైన పునాది అని, నొప్పిని ఏమాత్రం అలక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు.

# ఓటరు జాబితా సవరణ, డిజిటల్ సభ్యత్వ నమోదుపై బీఆర్ఎస్ దృష్టి

### – ధర్మారంలో బీఎల్ఏల సమావేశంలో మూల విజయరెడ్డి పిలుపు

ధర్మారం, జూలై28(ప్రజా జ్యోతి న్యూస్):తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు ధర్మపురి నియోజకవర్గ ఇన్‌చార్జి మూల విజయరెడ్డి ఆధ్వర్యంలో ధర్మారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండలంలోని వివిధ గ్రామాల బీఎల్ఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మూల విజయరెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ా×=) కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకుని విజయవంతం చేయాలని సూచించారు. 2002 ఓటరు జాబితాలో ఏవైనా లోపాలు లేదా సమస్యలు ఉంటే సంబంధిత రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు ఇంటింటికీ వెళ్లి కొత్త ఓటర్ల నమోదుకు కృషి చేయాలని, ప్రతి ఓటును విలువైనదిగా భావించి పనిచేయాలని పిలుపునిచ్చారు. త్వరలో బీఆర్ఎస్ పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రతి బూత్‌లో అత్యధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలంతా సమన్వయంతో పనిచేయాలని కోరారు. సమావేశం అనంతరం పార్టీ నాయకులు మూల విజయరెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడారం సింగల్ విండో చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్షుడు రాచూరి శ్రీధర్‌తో పాటు పార్టీ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా జగన్నాథ రథయాత్ర



కరీంనగర్ టౌన్, జూలై 28( ప్రజాజ్యోతి ) భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలకు జగన్నాథ రథయాత్ర గొప్ప ప్రతీక అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. భగత్ నగర్‌లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో జగన్నాథ రథయాత్ర, పండరీపుర యాత్ర విశిష్టతను తెలియజేస్తూ నిర్వహించిన ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఒడిశాలోని పూరీ జగన్నాథ ఆలయంలో ప్రతి ఏడాది నిర్వహించే రథయాత్రకు ఎంతో ప్రాచీనమైన చరిత్ర, ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉందన్నారు. శ్రీ జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రాదేవి ఉత్సవ విగ్రహాలను రథాలపై ఊరేగించే ఈ ఉత్సవం భక్తి, సమానత్వం, సేవాభావం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. జగన్నాథ రథయాత్రలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భక్తులు భావిస్తారని తెలిపారు. పండరీపుర యాత్ర విశిష్టతను వివరిస్తూ.. పాండురంగడిని శ్రీమహావిష్ణువు అవతారంగా భక్తులు కొలుస్తారని, ఆషాఢ, కార్తీక ఏకాదశి సందర్భంగా లక్షలాది మంది భక్తులు పండరీపురం యాత్రలో పాల్గొంటారని తెలిపారు. కులమత వర్గ భేదాలకు అతీతంగా భక్తులు ఒకే భావనతో పాల్గొనడం ఈ యాత్ర ప్రత్యేకత అన్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగ విశిష్టతను కూడా విద్యార్థులు తమ ప్రదర్శనల ద్వారా చాటిచెప్పారు. వివిధ వేషధారణలతో లష్కర్ బోనాల ప్రత్యేకతను ప్రదర్శించడంతో పాటు బోనాల నృత్యాలతో ఆకట్టుకున్నారు. విద్యార్థులు నిర్వహించిన భజనలు, నృత్యాలు, ఇతర ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల నుంచి భగత్ నగర్‌లోని భగత్ సింగ్ విగ్రహం వరకు జగన్నాథుని రథయాత్రను భక్తిశ్రద్ధలతో, నినాదాల మధ్య నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి

**– ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలి**

**– విపత్తుల నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలి**

**– ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ**

**–జిల్లా కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి**

**– హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూలై -28 (ప్రజాజ్యోతి) ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వర్షపాతం తగ్గుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టేలా అవగాహన కల్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ జాజూ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఎల్ నినో ప్రభావం, ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటల సాగు, విపత్తుల నిర్వహణ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి, రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై సూచనలు అందించాలని తెలిపారు. తక్కువ నీటి వినియోగంతో సాగు చేయగల పంటలను ప్రోత్సహించాలని, రైతులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పంటలను మార్చుకునేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి విపత్తులు సంభవించినా వెంటనే స్పందించేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విపత్తులు సంభవించినప్పుడు చేపట్టాల్సిన చర్యలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# పశు వైద్యశాల భవనంకు మరమ్మతులు చేపట్టాలి

**– మంత్రి అడ్లూరి చొరవ తీసుకోవాలని రైతుల విజ్ఞప్తి**



ధర్మారం,జూలై28(ప్రజా జ్యోతి న్యూస్):ధర్మారం మండలంలోని దొంగతుర్తి గ్రామంలో గ్రామ పశు వైద్యశాల భవనంకు మరమ్మతులు చేపట్టాలని పాడి రైతులు,పశుపోషకుల విజ్ఞప్తి చేస్తున్నారు. చుట్టూ నాలుగు గ్రామాల రైతులు ఈ పశు వైద్యశాలపై ఆధారపడి ఉన్నామని తెలిపారు. కిటికీలు,భవనం గోడలు,వరండా, ప్రవేశ మార్గం దెబ్బతిన్నట్లు కనిపిస్తుండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పశు వైద్యశాలపై చుట్టుపక్కల నాలుగు గ్రామాల పాడి రైతులు,గొర్రెలు,మేకలు పెంపకం దారులు ఆధారపడుతున్నారు. పశువులకు అనారోగ్యం కలిగినప్పుడు ఇక్కడే వైద్య సేవలు అందిస్తుండగా, భవనం పాడైపోవడంతో వైద్య సిబ్బంది,రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు. గ్రామస్థులు, పశుపోషకులు భవనానికి తక్షణమే మరమ్మతులు చేపట్టి, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని రైతుల కోరారు. సంబంధిత అధికారులు స్పందించి పశు వైద్యశాల భవన పరిస్థితిని పరిశీలించి,మరమ్మతులపై చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# వెంకట్రావుపేట రైతులకు వెలుగునిచ్చిన హైమాస్ లైట్

**– కాంగ్రెస్ ప్రభుత్వ రైతు సంక్షేమానికి మరో నిదర్శనం**



**కోనరావుపేట, జూలై .28(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామ వ్యవసాయ మార్కెట్ వద్ద కొనుగోలు కేంద్రంలో రైతుల సౌకర్యార్థం లక్ష ఇరవై ఐదు వేల వ్యయంతో నూతన హైమాస్ లైట్‌ను ఏర్పాటు చేయడం గ్రామ ప్రజలకు, రైతులకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే రైతులు రాత్రి వేళల్లో సరైన వెలుతురు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాములు, తేళ్లు వంటి ప్రమాదాలతో పాటు దొంగల భయం కూడా రైతులను వెంటాడుతున్న పరిస్థితిని గుర్తించిన ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు,ఆది శ్రీనివాస్, ప్రత్యేక చొరవతో ఈ హైమాస్ లైట్ ఏర్పాటు కావడం అభినందనీయం. అలాగే నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చుకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, కృషి ఫలితంగా కోనరావుపేట మండలానికి మంజూరైన మొత్తం 8 హైమాస్ లైట్లలో ఒకదాన్ని వెంకట్రావుపేట గ్రామానికి కేటాయించడం రైతులకు ఎంతో మేలు చేసే నిర్ణయంగా నిలిచింది. ఈ అభివృద్ధి కార్యక్రమం అమలులో నిరంతరం కృషి చేసి, సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ గ్రామానికి ఈ సౌకర్యం అందించడంలో సహకరించిన కోనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానుక సత్యం,కు ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా వెంకట్రావుపేట గ్రామ ప్రజలు, రైతులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


# ఇంటింటికి ఐదు మొక్కలు పంపిణీ

**– పచ్చదనమే భావితరాలకు భరోసా: సర్పంచ్ మూల మంగ**



ధర్మారం, జూలై 28(ప్రజా జ్యోతి న్యూస్):ధర్మారం మండలం రామయ్యపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ మూల మంగ మల్లేశం గౌడ్ నేతృత్వంలో గ్రామ ప్రజలకు ఇంటింటికి ఐదు మొక్కల చొప్పున పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మూల మంగ మల్లేశం గౌడ్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రతి కుటుంబం పంపిణీ చేసిన మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తే గ్రామం పచ్చదనంతో కళకళలాడుతుందని తెలిపారు. వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు, భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు చెట్ల పెంపకం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న హరిత కార్యక్రమాలను ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శైలజ రాణి, ఉపసర్పంచ్ గట్టమ్మ,వార్డు సభ్యులు బాలయ్య, మధుకర్,నాయకులు పంజాల శ్రీనివాస్, శ్రీకాంత్, రవి,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



**వీణవంక, జులై 28(ప్రజాజ్యోతి )** హుజూరాబాద్ నియోజకవర్గంలోని వీణవంక మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో ఆర్థిక భరోసా కల్పించాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాల అమలులో జాప్యం చేస్తోందని విమర్శిస్తూ, లబ్ధిదారులకు చెక్కులతో పాటు తులం బంగారం కూడా అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని, వీణవంక--జమ్మికుంట ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న కాల్వల పనులను పూర్తి చేసి, కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని రైతులకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లాలో విస్తారంగా వర్షాలు

**– కమాన్‌పూర్‌లో అత్యధికంగా 59.8 మి.మీ. నమోదు**



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 28 ప్రజాజ్యోతి:** పెద్దపల్లి జిల్లాలో మంగళవారం పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. జిల్లా వ్యాప్తంగా నమోదైన మాన్యువల్ (వాస్తవ) వర్షపాత గణాంకాల ప్రకారం కమాన్‌పూర్ మండలంలో అత్యధికంగా 59.8 మిల్లీమీటర్ల వం-షపాతం నమోదైంది. ఆ తర్వాత పెద్దపల్లి మండలంలో 52.4 మి.మీ., పాలకుర్తి మండలంలో 52.2 మి.మీ., మంథని మండలంలో 43.6 మి.మీ., శ్రీరాంపూర్ మండలంలో 38.0 మి.మీ., జూలపల్లి మండలంలో 34.6 మి.మీ., రామగుండం మండలంలో 29.2 మి.మీ., ఎలిగేడు మండలంలో 28.8 మి.మీ., సుల్తానాబాద్ మండలంలో 26.2 మి.మీ., అంతర్గాం మండలంలో 22.6 మి.మీ., ఓదెల మండలంలో 19.6 మి.మీ., రామగిరి మండలంలో 18.4 మి.మీ., ధర్మారం మండలంలో 14.6 మి.మీ., ముత్తారం (మంథని) మండలంలో 14.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఈ వర్షాలతో జిల్లాలోని చెరువులు, కుంటలు, వాగుల్లోకి నీటి ప్రవాహం పెరిగింది. రెతులు సాగు పనులను వేగవంతం చేస్తుండగా, పంటలకు ఈ వర్షాలు ప్రయోజనకరంగా ఉంటాయని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు.

# ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన



**కథలాపూర్, జులై 28(ప్రజాజ్యోతి):** కథలాపూర్ రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి యోగిత ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తన మేళాను మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా కుసుమ, కంది, పెసర, మినుము, అలసంద, అనుములు తదితర విత్తనాలను పరిశీలించి వివరాలు ఆయన అడిగి తెలుసుకున్నారు. వివిధ విత్తనాల లభ్యతతో పాటు కంది విత్తనాలు సబ్సిడీపై అందుబాటులో ఉన్నట్లు యోగిత వివరించారు. ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటలైన కంది, పెసర, మినుము, కుసుమ, అలసంద, అనుములు, కూరగాయల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం సూచిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్, ఎంపీవో, వ్యవసాయ విస్తరణ అధికారులు, సర్పంచులు, విత్తన డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

# పాదయాత్రలు కాదు పంప్ హౌస్ లు ఆన్ చేయండి: చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

**– నడిస్తే నీళ్లు రావు, కన్నెపల్లి నుండి విడిస్తే నీళ్లు వస్తాయి.**

**– రైతుల కోసం చేపట్టిన ధర్నాలో తీవ్ర ఉద్రిక్తత నడుమ సుంకె రవిశంకర్ అరెస్ట్.**



**గంగాధర, జూలై 28: (ప్రజా జ్యోతి)** చొప్పదండి నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకునేందుకు వెంటనే వరదకాల్వ, నారాయణపూర్ రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేయాలని బీఆర్ఎస్ చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గంగాధర ఎక్స్ రోడ్ వద్ద రైతులతో కలిసి నిర్వహించిన "రైతాంగం కోసం రవిశంకర్" నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో రైతుల సంక్షేమం పేరుతో పాదయాత్రలు, హామీలు ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో రైతులను పూర్తిగా విస్మరించిందని ఆయన విమర్శించారు. నిజంగా రైతులపై చిత్తశుద్ధి ఉంటే కన్నెపల్లి పంపులను ప్రారంభించి, అన్నారం--సుందిళ్ల--ఎల్లంపల్లి మార్గం ద్వారా మిడ్ మానేరు, వరదకాల్వలకు నీటిని విడుదల చేయాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వరదకాల్వ జీవనదిలా ప్రవహించి వేలాది ఎకరాలకు సాగునీరు అందేదని, ప్రస్తుతం చుక్కనీరు లేక దాదాపు 60 నుంచి 70 కిలోమీటర్ల పరిధిలోని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాల్వపై ఆధారపడి సాగు చేసే రైతులు మోటార్లు నడపలేక పొలాలను పడావుగా వదిలే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపూర్ రిజర్వాయర్‌కు సంబంధించిన కుడి, ఎడమ కాల్వల పనులను ప్రభుత్వం తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నారాయణపూర్ ప్రాజెక్టు ద్వారా చొప్పదండి నియోజకవర్గంలోని సుమారు 50 వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని, కాని ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతుల పంటలు ఎండిపోతున్నాయని విమర్శించారు. చొప్పదండి ప్రాంతాన్ని మరోసారి ఎడారిగా మార్చే పరిస్థితి కాంగ్రెస్ పాలనలో ఏర్పడిందని, రైతుల సంక్షేమం గురించి చెప్పే నాయకులు కేవలం ఫ్లెక్సీలు, బ్యానర్లకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు అందిన సాగునీటిని తిరిగి పునరుద్ధరించాలని, వెంటనే నీటి విడుదలపై నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకపోతే రానున్న రోజుల్లో మూడు జిల్లాల కలెక్టరేట్లను ముట్టడి చేసి రైతుల తరఫున పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని సుంకె రవిశంకర్ హెచ్చరించారు. రైతుల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గంగాధర మండల అధ్యక్షుడు మెచినేని నవీన్ రావు, నాయకులు గుడిసె తిరుపతి రాజ్, దోమకొండ మల్లయ్య, సముద్రాల అజయ్, మొహమ్మద్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు సేవిస్తే కఠినమైన శిక్షలు



**– గంజాయి లభించక మత్తు కోసం టాబ్లెట్లను ఇంజక్షన్ గా తీసుకుంటున్న ముగ్గురు యువకుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు**

**– గోదావరిఖని ఏసిపి మడత రమేష్**

**మంథని, జూలై 28 (ప్రజాజ్యోతి):** అక్రమంగా మత్తు పదార్థాలు సేవిస్తే కఠినమైన శిక్షలు అమలు చేస్తామని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ హెచ్చరించారు. పెద్దపల్లి జిల్లా మంథని పోలీస్ స్టేషన్లో గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం మంథని మండల స్థాయిలో మత్తు పదార్థాలు వినియోగం జరిగే అనర్థాలపై సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి రమేష్ గంజాయి లభించకపోవడంతో ట్యాబ్లెట్లను నీటిలో నాన్చి ఇంజక్షన్ల రూపంలో వాడిన ముగ్గురు యువకులు అదుపులోకి తీసుకుని గంజాయి ఇతర అక్రమ మత్తు పదార్థాలు సేవించే యువకుల తల్లిదండ్రులకు, మెడికల్ షాప్ నిర్వాహకులకు మంథనిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపి రమేష్ మాట్లాడుతూ సోమవారం రాత్రి మంథని లోని తమ్మి చెరువు కట్టపై ముగ్గురు యువకులు అనుమానాస్పదంగా కనిపించగా పెట్రోలింగ్ కానిస్టేబుల్స్ వారిని విచారించినట్లు తెలిపారు. యువకుల వద్ద టాబ్లెట్లు, సిరంజీలు లభించాయని, పట్టుకున్న వారిని విచారించగా వారికి గంజాయి సేవించే అలవాటు ఉందని, అది లభించకపోవడంతో మత్తు కోసం మెడికల్ షాప్ లో కొన్ని టాబ్లెట్లను కొనుగోలు చేసి వాటిని నీటిలో కలిపి ఇంజక్షన్ ద్వారా తీసుకుంటున్నట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి పూర్తిస్థాయి విచారణ చేస్తామని ఏసిపి తెలిపారు. అదేవిధంగా మత్తు పదార్థాలకు బానిసలైన యువకుల తల్లిదండ్రులకు గంజాయి, డ్రగ్స్ అలవాటు పడితే జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. మెడికల్ షాప్ యజమానులు ప్రిస్క్రిప్షన్ లేకుండా మైనర్లకు, అనుమానితులకు టాబ్లెట్స్ ఇవ్వకూడదని సూచించారు. సమావేశంలో మంథని సీఐ బుద్దే స్వామి, ఎస్ఐ సందీప్ కుమార్ పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.131 కోట్ల విలువైన వైద్య సేవలు

**-రెండేళ్లలో 2,081 ఆర్థో సర్జరీలు, 5,067 డెలివరీలు**
**-రూ.52 కోట్లతో 50 పడకల ఆసుపత్రి 100 పడకలకు ఆధునీకరణ**
**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు**



పెద్దపల్లి, ప్రతినిధి జూలై 28 (ప్రజాజ్యోతి): పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గత రెండేళ్లలో రూ. 131.62 కోట్ల విలువైన వైద్య సేవలను పేద ప్రజలకు అందించామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయరమణరావు తెలిపారు. మంగళవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన, అంతకుముందు ఆసుపత్రిలోని వివిధ వార్డులను సందర్శించి రోగులను కలిసి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లా ఆసుపత్రిలో రూ. 40 లక్షల వ్యయంతో కంటి, దంత, చెవి-ముక్కు-గొంతు, చర్మవ్యాధులు, ఆర్థోపెడిక్, శ్వాసకోశ తదితర విభాగాలకు అత్యాధునిక వైద్య పరికరాలను సమకూర్చినట్లు తెలిపారు. అలాగే రూ. 50 లక్షల వ్యయంతో ఎస్ఎన్సీయూలో 10 వార్మర్లు, 7 ఫోటోథెరపీ యూనిట్లు, 2 సీప్యాప్ యంత్రాలు, ఒక వెంటిలేటర్ ఏర్పాటు చేసి నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు 990 మంది నవజాత శిశువులకు సుమారు రూ. 9 కోట్ల విలువైన చికిత్స అందించామని వెల్లడించారు. జిల్లా ఆసుపత్రికి రూ. 20 లక్షలతో నూతన అంబులెన్స్ అందించినట్లు తెలిపారు. గత రెండేళ్లలో 2,081 ఆర్థో సర్జరీలు నిర్వహించి రూ. 10.40 కోట్ల విలువైన సేవలు అందించగా, 6,478 జనరల్ సర్జరీలకు రూ. 32.38 కోట్ల వ్యయం చేసినట్లు చెప్పారు. దంత వైద్య విభాగంలో 216 శస్త్రచికిత్సలు, 3,096 కంటిశుక్లం శస్త్రచికిత్సలు, 40,923 అల్ట్రాసౌండ్ స్కానింగ్‌లు, 2,355 ఈకో పరీక్షలు, 32,038 ఈసీజీ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా 5,067 ప్రసవాలు నిర్వహించి రూ. 25.33 కోట్ల విలువైన వైద్య సేవలు అందించినట్లు పేర్కొన్నారు. ల్యాప్రోస్కోపీ, ఆర్థ్రోస్కోపీ, యూరాలజీ శస్త్రచికిత్సలు కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రెండేళ్లలో 5.12 లక్షల మందికి ఉచితంగా మందులు పంపిణీ చేసి సుమారు రూ. 25.60 కోట్ల వ్యయం చేసినట్లు వెల్లడించారు. గతంలో జిల్లా ఆసుపత్రిలో సరైన వైద్య సేవలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని అన్నారు. జిల్లా ఆసుపత్రి రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఉత్తమ ఆసుపత్రిగా గుర్తింపు పొందడంలో సూపరింటెండెంట్, ఆర్ఎంఓ, వైద్యులు, సిబ్బంది, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కృషి అభినందనీయమని పేర్కొన్నారు. 2024 డిసెంబర్‌లో ముఖ్యమంత్రి రూ. 52 కోట్లతో 50 పడకల ఆసుపత్రిని 100 పడకలకు విస్తరించేందుకు నిధులు మంజూరు చేశారని, వచ్చే జనవరి--ఫిబ్రవరిలో నూతన భవనం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నందున ప్రజలు ఎక్కువ సంఖ్యలో వస్తున్నారని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, ఆసుపత్రి అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో రూ.34,700 అవినీతి

**- రూ.30 లక్షల అవినీతి వార్తల్లో నిజం లేదు**
**- పూర్తి విచారణ కొనసాగుతోంది**
**-14 కేసుల్లో రూ.34,700 అవినీతి**
**- సీపీ గౌస్ ఆలం**



కరీంనగర్ క్రైం, జూలై 28 (ప్రజాజ్యోతి): కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన డ్రంకెన్ డ్రైవ్ (డీడీ) కేసుల్లో జరిగిన అవకతవకలపై అంతర్గత విచారణలో 14 కేసుల్లో మొత్తం రూ. 34,700 మేర అవినీతి జరిగినట్లు తేలిందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం వెల్లడించారు. అయితే మీడియాలో ప్రచారం జరుగుతున్నట్లుగా రూ. 30 లక్షల అవినీతి జరిగిందనే వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. సీపీ తెలిపిన వివరాల ప్రకారం, మే 19న పద్మనగర్‌కు చెందిన బేతి రాజేందర్ అనే వ్యక్తి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డాడు. అయితే అతడు కోర్టుకు హాజరుకాకుండానే కేసు డిస్పోజ్ అయినట్లు విచారణలో తేలింది. ఈ ఘటనపై సమగ్ర నివేదికను డీఐజీకి పంపగా, నిందితుడి నుంచి రూ. 15 వేల లంచం తీసుకుని డూప్లికేట్ ఎస్‌టీసీ (సమ్మరీ ట్రయల్ కేసు) నంబర్ నమోదు చేసి కేసును అక్రమంగా డిస్పోజ్ చేసినట్లు ఆధారాలు లభించాయి. దీంతో ఆర్ఎస్సై శనిగల శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ కె. సాయి కృష్ణ, డీడీ డిస్పోజల్ స్టేషన్ కానిస్టేబుల్ ఎన్. కిరణ్‌లపై శాఖాపరమైన చర్యల్లో భాగంగా డీఐజీ ఇప్పటికే సస్పెన్షన్ విధించినట్లు తెలిపారు. ఈ ఘటన అనంతరం కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌తో పాటు ఇతర పోలీస్ స్టేషన్లలో 2025 జనవరి నుంచి 2026 జూన్ 30 వరకు నమోదైన డ్రంకెన్ డ్రైవ్ కేసులపై సమగ్ర విచారణ చేపట్టినట్లు సీపీ తెలిపారు. విచారణలో మొత్తం 113 కేసుల్లో డూప్లికేట్ లేదా రిపీటెడ్ ఎస్‌టీసీ నంబర్లు గుర్తించగా, వాటిలో 13 కేసుల్లో మాత్రమే అవినీతి జరిగినట్లు వెల్లడైందన్నారు. మూడు కేసుల్లో నిందితులు కోర్టుకు హాజరుకాకుండానే రూ. 6,000, రూ. 3,000, రూ. 1,0 00 చొప్పున జరిమానా చెల్లించినట్లు చూపించి కేసులను తప్పుగా డిస్పోజ్ చేసినట్లు తేలిందన్నారు. మరో 10 కేసుల్లో కోర్టు విధించిన జరిమానా కంటే అదనంగా మొత్తం రూ. 9,700 లంచంగా వసూలు చేసినట్లు గుర్తించినట్లు తెలిపారు. మిగిలిన 100 కేసుల్లో నిందితులు కోర్టుకు హాజరై జరిమానా చెల్లించినప్పటికీ, కోర్టు రికార్డుల్లో డూప్లికేట్ లేదా రిపీటెడ్ ఎస్‌టీసీ నంబర్లు నమోదైనట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఇప్పటివరకు జరిగిన విచారణలో మొత్తం 14 కేసుల్లో రూ. 34,700 మేర అవినీతి జరిగినట్లు నిర్ధారణ అయిందని, పూర్తిస్థాయి విచారణ ఇంకా కొనసాగుతోందని సీపీ తెలిపారు. ఈ సందర్భంగా వాహనదారులకు సీపీ విజ్ఞప్తి చేస్తూ, డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వారు తప్పనిసరిగా కోర్టులో హాజరై కోర్టు విధించిన జరిమానాను నేరుగా కోర్టు సిబ్బందికే చెల్లించాలని సూచించారు. ఎవరైనా పోలీసులు అదనపు డబ్బులు డిమాండ్ చేసినా లేదా కోర్టుకు హాజరు కాకుండానే కేసు డిస్పోజ్ చేస్తామని చెప్పినా వెంటనే సీపీ కార్యాలయం లేదా ఏసీబీకి ఫిర్యాదు చేయాలని కోరారు.

## నర్సింహులపల్లెలో రూ.2 లక్షల విలువైన వైకుంఠ రథం విరాళం




బీర్‌పూర్, జూలై 28 (ప్రజాజ్యోతి): బీర్‌పూర్ మండలం నర్సింహులపల్లె గ్రామానికి చెందిన గొర్ల జనార్దన్ (డీలర్), గొర్ల శ్రీకాంత్ యాదవ్ తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. తమ తల్లి కీ.శే. గొర్ల ఈశ్వరమ్మ, కీ.శే. గొర్ల సుజాతల జ్ఞాపకార్థం సుమారు రూ. 2 లక్షల సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన వైకుంఠ రథాన్ని వారు గ్రామ పంచాయతీకి అందజేశారు. గ్రామ ప్రజల అవసరాల కోసం ఇంతటి గొప్ప నిర్ణయం తీసుకున్న దాతలను పంచాయతీ పాలకవర్గం మనస్ఫూర్తిగా అభినందించింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎడ్ల సృజన -- సుశీన్, ఉప సర్పంచ్ గంగాధరి మల్లేశం, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు మరియు సిబ్బంది దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధికి, ప్రజా సేవకు ముందుకు వచ్చిన గొర్ల జనార్దన్, శ్రీకాంత్ యాదవ్‌ల సేవా నిరతి ఇతరులకు ఎంతో ఆదర్శనీయమని గ్రామస్తులు కొనియాడారు.

## జోగిన్ పల్లిలో వివో భవనం, అంగన్వాడి భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



(కోరుట్ల రూరల్, ప్రజాజ్యోతి, జూలై 28) కోరుట్ల మండలంలోని జోగినిన్ పల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న వివో , అంగన్వాడి భవనాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు లేకుండా నాణ్యత ప్రమాణాలు లోపించకుండా త్వరితగతిన భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ చేయమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గ్రామ ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పైడిమడుగులో జలసిరి కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



(కోరుట్ల రూరల్, ప్రజా జ్యోతి, జూలై 28) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలసిరి కార్యక్రమం లో భాగంగా ఫామ్ పాండ్ (వ్యవసాయ కుంటలు) నిర్మాణ పనులకు ఈరోజు పైడిమడుగు గ్రామంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శ్రీకారం చుట్టారు. తదనంతరం వారు మాట్లా డుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలు, ప్రయోజనాలను గూర్చి రైతులకు తెలియజేశారు. భూగర్భ జలాలను పెంపొందించి సాగునీటి వనరులను మెరుగుపరచడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తు లను పెంచడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ, ఎంపీడీవో, టెక్నికల్ ఆఫీసర్లు అధికారులు, గ్రామ కార్యదర్శి, గ్రామస్థాయి అధికారులు, రైతులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో గంజాయి విక్రయాల ముఠా గుట్టురట్టు: నలుగురు యువకులు అరెస్ట్




**జగిత్యాల టౌన్, జూలై 28 (ప్రజా జ్యోతి):**జగిత్యాల పట్టణంలో గుట్టు చప్పుడు కాకుండా సాగ ుతున్న గంజాయి విక్రయాల నెట్‌వర్క్‌ను జగిత్యాల టౌన్ పోలీసులు విజయ ు వంతంగా భగ్నం చేశారు. పోలీసుల ప్రత్యేక తనిఖీల్లో భాగం గా నలుగురు యువకులు పట్టుబడ్డారు. వారి వద్ద నుండి 120 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు మీడియా కు వెల్లడించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో పలు ఆసక్తికర విషయాలు వెలుగుచూశాయి. నిందితులు ఇతర రాష్ట్రాల నుండి రహస్యంగా గంజాయిని జగిత్యాల కు రవాణా చేస్తున్నట్లు తేలింది. ఇక్కడి స్థానిక యువతను, విద్యార్థు లను లక్ష్యంగా చేసుకుని చిన్న చిన్న ప్యాకెట్లలో ప్యాక్ చేసి విక్రయిుస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. యువత భవిష్యత్తును నాశనం చేసే ఇలాంటి అక్రమ ధందాలపై ఉక్కుపాదం మోపు తామని టౌన్ పోలీ సులు హెచ్చరించారు. పట్టణంలో ఎక్కడైనా గంజాయి విక్ర య ాలు లేదా రవాణా జరుగుతున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా రహస్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

## తాగి వాహనం నడిపిన వ్యక్తి జైలు శిక్ష

### మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు–ఎస్సై జి సతీష్

**బుగ్గారం, జూలై 28(ప్రజాజ్యోతి ):** సేవించి వాహనం నడిపిన వ్యక్తికి కోర్టు మూడు రోజుల జైలు శిక్ష విధించింది. బుగ్గారం మండలం మద్దునూరు గ్రామానికి చెందిన గజ్జెల మొండయ్య డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ఆదేశాలు, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి సూచనలు, ధర్మపురి సీఐ ఎ. రాంనర్సింహారెడ్డి పర్యవేక్షణలో బుగ్గారం ఎస్సై జి. సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో అతడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి ధర్మపురి ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జానకి ఎదుట హాజరుపరచగా, కోర్టు మూడు రోజుల జైలు శిక్ష విధించింది. మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు అతడిని జగిత్యాల సబ్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై జి సతీష్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

# సమన్వయంతో గ్రామాభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### –: అదనపు కలెక్టర్ రాజాగౌడ్

**కథలాపూర్, జులై 28(ప్రజాజ్యోతి):** గ్రామాల సమగ్రాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాజాగౌడ్ అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీడీఓ శంకర్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదు ఎకరాలు లేదా అంతకంటే ఎక్కువ భూమి కలిగిన రైతులు కనీసం రెండు ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా వ్యవసాయ శాఖ అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను రైతులకు వివరించి, ఆయిల్ పామ్ ద్వారా దీర్ఘకాలిక ఆదాయం పొందేలా ప్రోత్సహించాలని అన్నారు. ఎంపిడిఓ మదన్ మోహన్ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిరంతరాయంగా



కొనసాగాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా డ్రైనేజీల శుభ్రపరిచడం, చెత్త తొలగింపు, దోమల నివారణ చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. అలాగే జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ భూములను గుర్తించి నీటి కుంటల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించి, రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, వివిధ సర్పంచులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధుల సంక్షేమానికి జీవో ఇవ్వాలి: దగ్గుల వీరేశం



**బీర్‌పూర్, జూలై 28 (ప్రజా జ్యోతి):** గ్రామ పంచాయతీల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులకు వెంటనే గౌరవ వేతనం మంజూరు చేయాలని, విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్‌లో వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర మరియు జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుల ఆదేశాల మేరకు, బీర్‌పూర్ మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దగ్గుల వీరేశం జిల్లా కమిటీ సభ్యులతో కలిసి కలెక్టర్‌ను కలిసి ఈ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దగ్గుల వీరేశం మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యుల శ్రమను ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల సంక్షేమానికి తక్షణమే ప్రభుత్వం అనుకూలంగా జీవో ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటివరకు వారికి ఎలాంటి గౌరవ వేతనం అందడం లేదని, వారి సేవలకు తగిన గుర్తింపుగా వేతనాన్ని మంజూరు చేయాలని కోరారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన లేదా ప్రమాదాలకు గురైన ఉపసర్పంచ్‌ల కుటుంబాలకు ?5,00,000, అలాగే వార్డు సభ్యుల కుటుంబాలకు ?3,00,000 ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. గ్రామ పాలన మరింత బలోపేతం కావాలంటే గౌరవ వేతనంతో పాటు వారి సంక్షేమానికి తగిన భద్రతా చర్యలు కూడా తీసుకోవాలని కోరారు. ఈ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, త్వరితగతిన తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల ఫోరం నాయకులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అగ్గిమల్ల పాఠశాలల్లో ఘనంగా ప్రపంచ హైపటైటిస్ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాలు

### – లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

**గొల్లపెల్లి జులై 28 ప్రజాజ్యోతి** గొల్లపల్లి మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అగ్గిమల్ల జడ్పీహెచ్ఎస్, గొల్లపల్లి కేజీబీవీ పాఠశాలల్లో ప్రపంచ హైపటైటిస్ దినోత్సవం, ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో విద్యార్థులకు వ్యాధుల పట్ల అవగాహన సదస్సుతోపాటు పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించి మొక్కలు నాటడం జరిగింది ఈ సందర్భంగా లీడ్ ఇండియా రాష్ట్ర శిక్షణ సమన్వయకర్త తాడూరి శ్రీనివాస ఆచార్య మాట్లాడుతూ కాలేయ ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, వ్యాధి నివారణకు టీకాలు, పరిశుభ్రత అత్యంత కీలకమని తెలిపారు. అలాగే మహాత్మా గాంధీ మాటలను గుర్తుచేస్తూ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు, పచ్చని భూమిని అందించడమే మనం ఇచ్చే అతి పెద్ద కానుక అని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొమ్మెన కుమార్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత దెబ్బతింటే మానవాళి ఉనికికే



ప్రమాదమని ప్రకృతిని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లను పర్యావరణ స్పృహను పెంపొందించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పద్మ అగ్గిమల్ల జడ్. పి. హెచ్. ఎస్ ఉపాధ్యాయులు తిరుపతి లక్ష్మీరాజం ఎల్లయ్య విజయ్ లక్ష్మీపతి సంతోష్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు